# మహిళలకు ఆరోగ్య సంరక్షణ అవసరం



పెల్వీ ఈజ్ పరికరాన్ని ఆవిష్కరిస్తున్న జేఎన్‌టీయూ వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్ తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి7 (ఆంధ్ర జ్యోతి): మహిళలకు ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యమని జేఎన్‌టీయూ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ కిషన్‌కుమార్ రెడ్డి అన్నారు. వర్సిటీలోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ (టీబీఐ)లో పూర్వ విద్యార్థులు రూపొందించిన పెల్వీ ఈజ్ పరికరాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ... మహిళల ఆరోగ్య సమస్యల కంటే వాటిపై ఉన్న సామాజిక మౌనమే పెద్ద సమస్య అని చెప్పారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ప్రారంభించిన సామాజిక ఉద్యమానికి సోషల్‌మీడియాలో "స్టాప్ ది సైలెన్స్ ఆఫ్ సఫరింగ్స్" హాష్‌టాగ్‌ను వినియోగించాలని సూచించారు. వర్సిటీలోని మెకానికల్ విభాగంలో చదివిన పూర్వవిద్యార్థి, టెకారో స్టార్టప్ వ్యవస్థాపకులు నిశాంత్‌కుమార్ మార్తా మాట్లాడుతూ.. 'పెల్వీ ఈజ్" పెల్విక్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వినూత్న సాంకేతిక పరిష్కారాలను ఎలా అందిస్తున్నట్లు వివరించారు. టెకారో సంస్థ ద్వారా పెరినియో మీటర్లు, వెజైనల్ వెయిట్స్, డైలేటర్లు వంటి వైద్య పరికరాలను అభివృద్ధి చేశామని, వీటి ద్వారా మూత్ర నియంత్రణ, కండరాల బలవర్ధనం, ప్రసవానంతర ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, డైరెక్టర్లు శ్రీదేవి, విజయకుమారి, భ్రమర తదితరులు పాల్గొన్నారు.